


స్టార్ త్రినేత్రం దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు జిల్లాలు, నియోజకవర్గాలు, మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను

ఆసక్తి గలవారు 9700950084 నెంబర్‌కు మీ రెజ్యూమ్ పంపగలరు.

వెబ్ సైట్: http://www.startrinethram.com




# స్టార్ త్రినేత్రం

RNI NO: TELTEL12350

http://www.startrinethram.com

అనుక్షణం అక్షరసత్యం — తెలుగు దినపత్రిక

హైదరాబాద్ | సంపుటి : 01 | సంచిక : 137 | ఎడిటర్. డీ.శివకృష్ణ | శనివారం19-04-2025 | పేజీలు : 4 | వెల : 5


## తెలంగాణలో తోషిబా
# భారీ పెట్టుబడులు

- హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీ పెట్టనున్న తోషిబా
- జపాన్ లో రేవంత్ సమక్షంలో ఒప్పందం
- రూ. 562 కోట్ల పెట్టుబడులు పెడుతున్న తోషిబా
- టోక్యో నుంచి చాలా నేర్చుకున్నా: జపాన్ రోడ్‌షోలో రేవంత్ రెడ్డి
- భారత్-జపాన్ కలిసి ప్రపంచానికి అద్భుతమైన భవిష్యత్తుని నిర్మించుదామని పిలుపు
- జపాన్ పర్యటనలో పలు దిగ్గజ కంపెనీలతో రేవంత్ రెడ్డి బృందం భేటీ



జపాన్ దిగ్గజ సంస్థ తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్ మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణలో భారీ పెట్టుబడులు పెట్టేందుకు ముందుకొచ్చింది. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ప్రాజెక్ట్ కోసం రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. జపాన్ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ షిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేశ్ రంజన్ ఒప్పందంపై సంతకాలు చేశారు. హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయనుంది. దీంతోపాటు పవర్ ట్రాన్స్ ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్ గేర్ తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్ గ్రేడ్ చేయనుంది. కొత్త ప్లాంట్ ద్వారా పెద్ద సంఖ్యలో ఉపాధి అవకాశాలు రానున్నాయి. టీటీడీఐకి రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలు ఉన్నాయి. కొత్త పెట్టుబడులతో ఇప్పుడు మూడో ఫ్యాక్టరీ రానుంది. తెలంగాణకు పెట్టుబడులతో రావాలని, చైనా ప్లస్ వన్ ప్రత్యామ్నాయంగా ఎదుగుతోన్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టి అభివృద్ధి చెందాలని జపాన్ పారిశ్రామికవేత్తలు, వ్యాపారవేత్తలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం పలికారు. టోక్యోలోని హోటల్ ఇంపీరియల్‌లో జరిగిన ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్ రోడ్‌షోలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ అధికారిక బృందం రాష్ట్రంలో పెట్టుబడులకు ఉన్న అనేక అవకాశాలను సమగ్రంగా వివరించింది. వివిధ రంగాలకు చెందిన 150 మందికి పైగా జపాన్ పారిశ్రామికవేత్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు జపాన్ వ్యాపారవేత్తలను ముఖ్యమంత్రి సాదరంగా ఆహ్వానించారు. "భారతదేశంలోనే అతిపిన్న రాష్ట్రమైన తెలంగాణ వేగంగా అభివృద్ధి చెందుతూ మీకు హృదయపూర్వక స్వాగతం పలుకుతున్నది. జపాన్‌ను 'ఉదయించే సూర్యుడి దేశం' అని పిలుస్తారు. మా ప్రభుత్వ నినాదం 'తెలంగాణ రైజింగ్'. ఈ రోజు తెలంగాణ జపాన్‌లో ఉదయిస్తున్నది," అని ఉద్ఘాటించారు."టోక్యో చాలా గొప్ప నగరం. ఇక్కడి మౌలిక సదుపాయాలు, పర్యావరణ పరిరక్షణ, ఆవిష్కరణలు అద్భుతం. జపాన్ ప్రజల సౌమ్యత, మర్యాద, క్రమశిక్షణ నన్ను ఎంతగానో ఆకర్షించాయి. హైదరాబాద్‌ను అభివృద్ధి చేయడంలో టోక్యో నుంచి మేము చాలా నేర్చుకున్నాము," అని పేర్కొన్నారు.తెలంగాణలో పెట్టుబడులపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జపాన్ లో ప్రజెంటేషన్ ఇచ్చారు. ప్రస్తుతం సిఎం రేవంత్ జపాన్ పర్యటనలో ఉన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు ఆకర్షించేందుకు ఆయన ఈ నెల 15న జపాన్ వెళ్లారు. ఈ పర్యటనలో భాగంగా శుక్రవారం ఇండియా-జపాన్ ఎకనామిక్ పార్ట్‌నర్‌షిప్‌కు హాజరయ్యారు. తెలంగాణలో పెట్టుబడులకు అవకాశాలపై ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈ సందర్భంగా జపాన్ పారిశ్రామికవేత్తలను సీఎం రేవంత్ ఆహ్వానించారు. లైఫ్‌సైన్సెస్, ఏఐ, ఈవీ, ఎలక్ట్రానిక్స్, టెక్స్‌టైల్స్ రంగాల్లో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానం పలికారు. ఇవాళ జపాన్‌లో తెలంగాణ ఉదయిస్తోందని..అభివృద్ధిలో టోక్యో నుంచి ప్రేరణపొందుతున్నామని సిఎం రేవంత్ అన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎడబ్ల్యూఎస్, ఎన్‌టీటీ, టిల్‌మన్ హోల్డింగ్స్, సీటీఆర్ఎల్ఎస్ వంటి దిగ్గజ కంపెనీల డేటా సెంటర్ ప్రాజెక్టులతో పాటు, ఎన్‌టీటీ డేటా భారీ పెట్టుబడి ఒప్పందంతో హైదరాబాద్ దేశంలో ప్రముఖ డేటా సెంటర్ హబ్‌గా మరింత బలపడిందని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో ఎన్‌టీటీ డేటా, నెయిసా నెట్‌వర్క్స్‌ల నుంచి బోర్డు సభ్యుడు కెన్ కట్సుయామా, డైరెక్టర్ తడావోకి నిషిమురా, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా సెంటర్స్ ఇండియా మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ బజ్‌పాయ్, నెయిసా సీఈవో, ఎన్‌టీటీ గ్లోబల్ డేటా ఛైర్మన్ శరద్ సంఘీ ఈ ఒప్పందంలో పాల్గొన్నారు.ఈ ఒప్పందం ద్వారా హైదరాబాద్‌లో 400 మెగావాట్ల సామర్థ్యంతో కూడిన ఏఐ డేటా సెంటర్ క్లస్టర్ నిర్మితమవుతుంది. 25,000 జీపీయూలతో భారతదేశంలోనే అత్యంత శక్తివంతమైన ఏఐ సూపర్‌కంప్యూటింగ్ మౌలిక సదుపాయాలను ఈ క్లస్టర్ అందిస్తుంది.తెలంగాణను దేశంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రాజధానిగా మార్చాలనే లక్ష్యంతో ఈ ప్రాజెక్టు రూపొందుతోంది. ఎన్‌టీటీ డేటా, నెయిసా కంపెనీలు సంయుక్తంగా ఏఐ-ఆధారిత సొల్యూషన్స్‌ను అభివృద్ధి చేసేందుకు ఈ క్లస్టర్ ఆవిష్కరణల కేంద్రంగా నిలుస్తుంది.ఈ ఏఐ డేటా సెంటర్ క్లస్టర్‌ను 500 మెగావాట్ల వరకు గ్రిడ్ విద్యుత్‌తో, మిగిలినది పునరుత్పాదక శక్తి ద్వారా నిర్వహిస్తారు. లిక్విడ్ ఇమ్మర్షన్ వంటి అత్యాధునిక కూలింగ్ టెక్నాలజీలను అవలంభిస్తారు. ఈ ప్రాజెక్టును ఉన్నత ఈఎస్‌జీ (ఎన్విరాన్‌మెంటల్, సోషల్, గవర్నెన్స్) ప్రమాణాలతో అభివృద్ధి చేస్తారు.రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందం

తోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను

మిగతా 2లో

# హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం

-అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్ సహా పలు ప్రాంతాల్లో వర్షం

నగరంలో జలమయమైన రహదారులు

-నగర కూడళ్లలో ట్రాఫిక్ జామ్‌తో వాహనదారుల ఇబ్బందులు



**హైదరాబాద్:** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షం కురుస్తోంది. అబిడ్స్, నాంపల్లి, బంజారాహిల్స్, మాదాపూర్, చైతన్యపురి, దిల్‌సుఖ్‌నగర్, వనస్థలిపురం, గాంధీభవన్, కార్వాన్, కుత్బుల్లాపూర్, మియాపూర్, గచ్చిబౌలి, నానక్‌రామ్‌గూడ, సికింద్రాబాద్, గాంధీ ఆసుపత్రి, మెట్టుగూడ తదితర ప్రాంతాల్లో భారీ వర్షపాతం నమోదైంది.పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. కార్యాలయాల నుంచి ఇళ్లకు వెళ్లే సమయం కావడంతో వాహనదారులు ట్రాఫిక్ జామ్‌ల కారణంగా తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారు. తెలంగాణలోని పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి

మిగతా 2లో

# గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలి

- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కవిత బహిరంగ లేఖ
- గ్రూప్-1 పరీక్షలు రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని డిమాండ్
- నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపణ



# తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు

-బండి సంజయ్ - రేవంత్ రెడ్డి 'యంగ్ ఇండియా' బ్రాండ్‌కు బండి సంజయ్ కౌంటర్

-యంగ్ ఇండియా పేరుతో నెహ్రూ కుటుంబం రూ. 2 వేల కోట్లు దోచుకుందని ఆరోపణ

-రేవంత్ రెడ్డి ఫోర్త్ సిటీ పేరుతో రూ. 50 వేల కోట్ల దోపిడీకి కుట్ర చేశారని విమర్శలు




**హైదరాబాద్:** వక్ఫ్ భూములు, నేషనల్ హెరాల్డ్ ఆస్తులపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా మజ్లిస్ పార్టీ హైదరాబాద్ లో నిర్వహించబోతున్న బహిరంగ సభకు రేవంత్ రెడ్డి సర్కార్ ఆర్థిక సహకారం అందిస్తోందని వ్యాఖ్యానించారు.

బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మనోహర్ రెడ్డి, కార్యదర్శులు ఎస్.ప్రకాశ్ రెడ్డి, ఉమారాణి, అధికార ప్రతినిధులు విఠల్, రాణి రుద్రమాదేవి, ఎమ్మెల్సీ అభ్యర్థి గౌతమ్ రావు, యువమోర్చా రాష్ట్ర అధ్యక్షులు మహేందర్ తదితరులతో కలిసి బండి సంజయ్ నీ మీడియాతో మాట్లాడుతూ, సభలు, సమావేశాలు, ఆందోళనల పేరుతో అల్లర్లకు కుట్ర చేస్తున్నాయని చెప్పారు. ఇదే జరిగితే హైదరాబాద్ లో బెంగాల్ తరహా పరిస్థితులు ఉత్పన్నమవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే కట్టడి చేయాల్సిన అవసరం ఉందని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు రేవంత్ రెడ్డి సర్కారే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో బీజేపీకి ఏం సంబంధమని బండి సంజయ్ ప్రశ్నించారు. 'నేషనల్ హెరాల్డ్ పత్రిక ఆస్తులను కాజేసేందుకు యంగ్ ఇండియా ట్రస్ట్ పేరుతో డూప్లికేట్ గాంధీ కుటుంబం కుట్ర చేసింది. దానవీరశూర కర్ణ సినిమాను మించి పాత్రలను పోషించింది డూప్లికేట్ గాంధీ కుటుంబమే. నేషనల్ హెరాల్డ్ పత్రికకు వాళ్లే డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీకి వాళ్లే అధినేతలు, యంగ్ ఇండియా ట్రస్టుకు వాళ్లే డైరెక్టర్లు. పత్రిక ఆస్తులను వ్యక్తిగత ఆస్తులుగా మార్చుకునేందుకు చేసిన కుట్ర కోణంపై 2012లో కేసు వేశారు. దీనిపై 2013లో కోర్టు నోటీసులు జారీ చేసింది. సీబీఐ విచారణకు ఆదేశించింది. అరెస్ట్ కాకుండా బెయిల్ పై ఉన్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలు

# 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయండి:

- కర్ణాటక ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ లేఖ
- విద్యా వ్యవస్థలో దళిత, ఆదివాసీ వర్గాల విద్యార్థులు వివక్ష
- ఎదుర్కొంటున్నారన్న రాహుల్ గాంధీ అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టం మరే బిడ్డా ఎదుర్కోకూడదన్న రాహుల్ గాంధీ



# కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

- హైదరాబాద్ స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ ఎందుకు పోటీ చేయడం లేదని ప్రశ్న
- బీజేపీని ఓడించే ఏకైక లక్ష్యంతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పనిచేస్తున్నాయని విమర్శ
- బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదన్న కిషన్ రెడ్డి



కాంగ్రెస్ పార్టీ పట్ల ఎలా వ్యవహరించాలనే దానిపై కేటీఆర్ సర్టిఫికెట్ బీజేపీకి అవసరం లేదని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. హైదరాబాద్ స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఎందుకు పోటీ చేయడం లేదని ఆయన

మిగతా 2లో

# రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్



- బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వకుండా నోటిఫికేషన్లు ఇవ్వవద్దన్న తీన్మార్ మల్లన్న
- రిజర్వేషన్లు లేకుండా నోటిఫికేషన్లు ఇస్తే ముఖ్యమంత్రి కుర్చీని గుంజేస్తామని హెచ్చరిక

# తెలంగాణలో తోషిబా భారీ పెట్టుబడులు

రూ.562 కోట్ల పెట్టుబడులకు ఒప్పందంతోషిబా కార్పొరేషన్ అనుబంధ సంస్థ టీటీడీఐ (ట్రాన్స్‌మిషన్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్స్ ఇండియా) తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పని చేసేందుకు ముందుకొచ్చాయి. విద్యుత్ సరఫరా, పంపిణీ రంగంలో పెట్టుబడులు, ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ప్రభుత్వంతో ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది.ఈ ఒప్పందం ప్రకారం హైదరాబాద్ సమీపంలోని రుద్రారంలో టీటీడీఐ సర్జ్ అరెస్టర్స్ తయారీ ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తుంది. వీటితో పాటు పవర్ ట్రాన్స్ఫార్మర్స్, డిస్ట్రిబ్యూషన్ ట్రాన్స్ఫార్మర్స్, గ్యాస్ ఇన్సులేటెడ్ స్విచ్‌గేర్ (జీఐఎస్) తయారీ సామర్థ్యాన్ని విస్తరించడానికి ఇప్పటికే అక్కడ ఉన్న ఫ్యాక్టరీలను అప్‌గ్రేడ్ చేయనుంది.ఈ ప్రాజెక్ట్ కు రూ. 562 కోట్ల పెట్టుబడులు పెట్టనున్నారు. అత్యాధునిక టెక్నాలజీని ఉపయోగించే ఈ కొత్త ఫ్యాక్టరీ విద్యుత్ రంగంలో పెరుగుతున్న డిమాండ్‌ను తీర్చడంతో పాటు ఉద్యోగ అవకాశాలను కల్పిస్తుంది.
రుద్రారంలో ఇప్పటికే రెండు ఫ్యాక్టరీలను విజయవంతంగా నిర్వహిస్తున్న టీటీడీఐ, ఈ కొత్త పెట్టుబడితో మూడో ఫ్యాక్టరీ నెలకొల్పనుంది. ప్రస్తుతం ఉన్న ఫ్యాక్టరీల సామర్థ్యాన్ని విస్తరించనుంది.టోక్యోలో జరిగిన ఉన్నత స్థాయి సమావేశంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి సమక్షంలో తోషిబా కార్పొరేషన్ ఎనర్జీ బిజినెస్ డైరెక్టర్ హిరోషి కనెటా, రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జయేష్ రంజన్, టీటీడీఐ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ హిరోషి ఫురుటా ఈ ఒప్పందంపై సంతకాలు చేశారు.సీఎం రేవంత్ రెడ్డి రెండో రోజు జపాన్ పర్యటన బిజీ బిజీగా సాగుతోంది. అందులోభాగంగా శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తెలంగాణ రైజింగ్ ప్రతినిధి బృందం జపాన్‌లోని టోక్యో వాటర్ ఫ్రంట్ (%uశీనఎశీ ఔఖవతీటతీశీత్%) ను సందర్శించింది.



టోక్యో మహానగరం మధ్య నుంచి పారే సుమిదా నది రివర్ ఫ్రంట్‌గా అభివృద్ధి చేసిన తర్వాత పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తోంది.
టోక్యో నగరం మధ్యన జల రవాణాకు అనుగుణంగా రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేయడం, సుమిదా నది పక్క నుంచి పొడవాటి ఫ్లైఓవర్, అవసరమైన చోట ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో పాటు ఇతర మౌలిక సదుపాయాలు టోక్యో నగర రూపురేఖలను ఎలా మార్చిందీ ఈ ప్రతినిధి బృందం పరిశీలించింది.మూసీ పునరుజ్జీవం ప్రాజెక్టు ద్వారా హైదరాబాద్ నగరాన్ని తీర్చిదిద్దడానికి ప్రణాళికలు సిద్ధమవుతున్న నేపథ్యంలో ముఖ్యమంత్రి నేతృత్వంలోని ప్రతినిధి బృందం టోక్యో రివర్ ఫ్రంట్‌ను క్షుణ్ణంగా పరిశీలించింది.
భారీ పెట్టుబడులు..కాగా, ఈరోజు రెండు సంస్థలు తెలంగాణ ప్రభుత్వంతో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకొన్నాయి. రుద్రారంలో కొత్త ఫ్యాక్టరీని స్థాపించడానికి తోషిబా కంపెనీ రూ. 562 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ముందుకు వచ్చింది.

# గ్రూప్ 1 పరీక్షలు మళ్లీ నిర్వహించాలి

హైదరాబాద్: గ్రూప్-1 నోటిఫికేషన్‌ను రద్దుచేసి పరీక్షను మళ్లీ నిర్వహించాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. . ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 నిర్వహించడంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టి వేయబడ్డాయని చెప్పారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీ లోపించిందని విమర్శించారు. యువత జీవితాలతో ప్రభుత్వం చెలగాటమాడడం ఆక్షేపనీయమన్నారు. గ్రూప్ -1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలున్నాయని చెప్పారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్‌టికెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందన్నారు.జవాబు పత్రాల మూల్యాంకనంపైనా అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయని వెల్లడించారు. అభ్యర్థులు వ్యక్తం చేస్తున్న ఆందోళన ధర్మబద్ధమని హైకోర్టు కూడా గుర్తించి నియామకాల ప్రక్రియకు బ్రేకులు వేసిందన్నారు. నీళ్లు, నిధులు, నియామకాలే తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యమనే విషయాన్ని ప్రభుత్వ పెద్దలు గుర్తించాలన్నారుతెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బహిరంగ లేఖ రాశారు. గ్రూప్-1 పరీక్షలను రద్దు చేసి, తిరిగి నిర్వహించాలని ఆమె డిమాండ్ చేశారు. గ్రూప్-1 పరీక్షల నిర్వహణలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా నిరుద్యోగుల జీవితాలు అగాధంలోకి నెట్టివేయబడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉద్యోగ నియామకాల్లో పారదర్శకత, జవాబుదారీతనం లోపించాయని ఆరోపించారు.గ్రూప్-1 పరీక్ష నిర్వహించిన తీరు, ఫలితాల వెల్లడిపై అభ్యర్థుల్లో అనేక సందేహాలు కలుగుతున్నాయని అన్నారు. ప్రిలిమ్స్, మెయిన్స్‌కు వేర్వేరు హాల్ టిక్కెట్ నెంబర్ల కేటాయింపుతో గందరగోళం నెలకొందని అన్నారు. మెయిన్స్‌కు 21,075 మంది హాజరు కాగా, ఫలితాలు ప్రకటించేసరికి 10 మంది అభ్యర్థులు పెరిగారని, ఈ సంఖ్య ఎలా పెరిగిందని ప్రశ్నించారు. బయోమెట్రిక్ హాజరు విధానం అమలు చేసినప్పటికీ అభ్యర్థుల హాజరు విషయంలో వ్యత్యాసం ఉందని అన్నారు.అందరు అభ్యర్థులు నిజంగా పరీక్షకు హాజరయ్యారా లేదా వారిని మధ్యలో చేర్చారా అని నిలదీశారు. మూల్యాంకనం పైనా సందేహాలు ఉన్నాయని కవిత ఆ లేఖలో పేర్కొన్నారు. ప్రముఖ విశ్వవిద్యాలయాల అధ్యాపకులతో వాల్యుయేషన్ చేయిస్తామని టీజీపీఎస్సీ ప్రకటించినప్పటికీ, విశ్రాంత అధ్యాపకులతో చేయించారని ఆరోపించారు.
రాష్ట్రవ్యాప్తంగా 45 కేంద్రాలలో పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించిన టీజీపీఎస్సీ, ఆ తర్వాత ఒక కేంద్రాన్ని పెంచిందని గుర్తు చేశారు. రెండు పరీక్ష కేంద్రాల్లో మెయిన్స్ పరీక్షలకు హాజరైన రెండు కోచింగ్ సెంటర్లకు చెందిన 71 మంది అభ్యర్థులు ఉద్యోగాలకు అర్హత సాధించడం వెనుక ఏదో జరిగిందని అభ్యర్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ఆ రెండు పరీక్ష కేంద్రాల్లోని 71 మంది ఉద్యోగాలకు ఎంపికైనది నిజమేనని టీజీపీఎస్సీ కూడా అంగీకరించిందని వెల్లడించారు. అభ్యర్థుల ఆందోళన నేపథ్యంలో హైకోర్టు నియామక ప్రక్రియకు బ్రేక్ వేసిందని గుర్తు చేశారు.

# తెలంగాణలోనూ బెంగాల్ పరిస్థితులు

ఆ కేసుతో మోదీ ప్రభుత్వానికి ఏం సంబంధం" అని మండిపడ్డారు. నేషనల్ హెరాల్డ్ పత్రికలో 5 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు వాటాదారులుగా ఉన్నారని, ఆ ఆస్తుల్లో కాంగ్రెస్ కార్యకర్తలకు సైతం వాటా ఉందని వ్యాఖ్యానించారు.
ఈ నేపథ్యంలో కాంగ్రెస్ నేతలంతా ధర్నా చేయాల్సింది ఈడీ ఆఫీస్ ముందు కాదని, ఆ ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేసిన సోనియాగాంధీ నివాసం ఎదుట అని సూచించారు.నేషనల్ హెరాల్డ్ కేసు విషయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు కుట్రలు చేస్తోంది. నిన్న హైదరాబాద్ లో కాంగ్రెస్ నేతలు చేసింది బూతు ధర్నా. ప్రధానిని, కేంద్ర మంత్రిపట్ల గౌరవం లేకుండా బూతులు మాట్లాడిన కాంగ్రెస్ నేతలను ఏమనుకోవాలో పార్టీ రాష్ట్ర ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, ఉప ముఖ్యమంత్రి భట్టి సమాధానం చెప్పాలే. వాళ్లు మాట్లాడిన బూతులను మీరు సమర్థిస్తున్నారా?నేషనల్ హెరాల్డ్ కేసును చూస్తే దానవీరశూర్ణ లెక్క సినిమా కన్పించింది. నేషనల్ హెరాల్డ్ కేసు కూడా అట్లనే ఉంది. కాంగ్రెస్ పార్టీ వాళ్లదే. నేషనల్ హెరాల్డ్ పేపర్ వాళ్లదే, యంగ్ ఇండియా ట్రస్ట్ వాళ్లదే. నష్టాల పేరుతో 90 కోట్లు ఇచ్చింది వాళ్లే. యంగ్ ఇండియా ట్రస్ట్ పెట్టి ఆ ఆస్తులను కొట్టేయాలనుకుంది వాళ్లే. దీనిపై కేసు విచారణ స్టార్ట్ అయ్యింది యూపీఏ హయాంలోనే%ొ% కోర్టుకు వెళ్లి బెయిల్ తెచ్చుకుంది వాళ్లే%%ఇందులో మోదీ పాత్ర ఏముంది? బీజేపీకి ఏం సంబంధం?1938లో జవహర్‌లాల్ నెహ్రూ నేషనల్ హెరాల్డ్ వార్తా పత్రికను స్థాపించారు. 5 వేల మంది స్వాతంత్య ఉద్యమకారులు ఇందులో భాగస్వాములు(షేర్ హోల్డర్స్). అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%) సంస్థ పేరుతో ప్రచురిస్తుంది. %ూజీూ% సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుంది. ఆర్థిక సంక్షోభం కారణంగా 2008లో నేషనల్ హెరాల్డ్ పత్రికను మూసివేశారు. 2010లో సోనియాగాంధీ కుటుంబం యంగ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (%×ూ%) కంపెనీ స్థాపించారు. ఇందులో సోనియా గాంధీ 38 శాతం, రాహుల్ గాంధీ శాతం వాటా కలిగి ఉన్నారు. వీరితోపాటు కాంగ్రెస్ నేతలు మోతీలాల్ హోరా, శ్యాంపిట్రోడా, సుమన్ దుబేలు మిగిలిన 24 శాతం వాటాలను కలిగి ఉన్నారు. నేషనల్ హెరాల్డ్ ఆస్తుల విలువ 2,000 కోట్లకు పైమాటే. యంగ్ ఇండియా సంస్థ కేవలం 50 లక్షలు చెల్లించి నేషనల్ హెరాల్డ్ ఆస్తుల వాటాలను కొనుగోలు చేసింది. వ్యక్తిగత ప్రయోజనాల కోసమే యంగ్ ఇండియా సంస్థను స్థాపించి నేషనల్ హెరాల్డ్ ఆస్తులను కాజేసేందుకు కుట్ర చేశారని, ఇది అతిపెద్ద అవినీతి అని పేర్కొంటూ 2012లో సుబ్రమణ్య స్వామి నేషనల్ హెరాల్డ్ కేసు దాఖలు చేశారు.
దీనిపై న్యాయస్థానం (రౌస్ ఎవిన్యూ కోర్ట్) దీనిపై నోటీసులు జారీ చేసింది. 2013లో సీబీఐ ఈ కేసుపై దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో అరెస్ట్ కాకుండా బెయిల్ తెచ్చుకుని బయట ఉన్న నిందితులు సోనియాగాంధీ, రాహుల్ గాంధీలే. 2023, నవంబర్ లో అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ (%ూజీూ%) యొక్క ₹661 కోట్ల విలువైన ఆస్తులను ఈడీ స్వాధీనం చేసుకుంది. అట్లాగే %×ూ% సంస్థకు చెందిన మొత్తం ₹751.9 కోట్ల విలువైన ఆస్తులను స్వాధీనం చేసుకున్నది.ఈ కేసు విచారణను పూర్తి చేసిన ఎన్ ఫోర్స్ మెంట్ డైరెక్టరేట్ 2025 ఏప్రిల్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేసి కోర్టుకు సమర్పించింది. సోనియా గాంధీ, రాహుల్ గాంధీ ప్రధాన నిందితులుగా పేర్కొన్నది. ప్రైవేట్ వ్యక్తులైన సోనియాగాంధీ కుటుంబం కాంగ్రెస్ పార్టీ నిధులను వాణిజ్య అవసరాల కోసం వాడుకుని మనీ లాండరింగ్ కు పాల్పడిందని అందులో పేర్కొంది. దాదాపు 998 కోట్ల రూపాయల మనీ లాండరింగ్ జరిగినట్లు పేర్కొంది. ఈ అంశం ఇప్పుడు కోర్టు పరిధిలో ఉంది. ఏప్రిల్ 25న ఈడీ చార్జ్ షీట్ పై విచారణ చేయాలా? వద్దా? అనే అంశంపై న్యాయస్థానం నిర్ణయం తీసుకోబోతోంది.ఇప్పుడు మీరు చెప్పండి%ొ% ఇందులో కక్ష సాధింపు ఏముంది? అసలు ఈ కేసుకు, మోదీ ప్రభుత్వానికి, కిషన్ రెడ్డికి ఏం సంబంధం? 2012లో ఈ కేసు దాఖలైంది. ఈ కేసుపై న్యాయస్థానం విచారణ చేస్తోంది. సోనియాగాంధీ, రాహుల్ గాంధీ ఈ కేసులో ముద్దాయిలు. బెయిల్ తీసుకున్న నిందితులు. ఇందులో బీజేపీ పాత్ర ఏముంది? బీజేపీని తిట్టిపోసుడేంది?ఈ డూప్లికేట్ గాంధీ కుటుంబం ఏమైనా రాజ్యాంగానికి అతీతులా? ఇటలీ మూలాలున్నయ్ కాబట్టి భారతీయ చట్టాలు వర్తించవనుకుంటున్నారా? ఒక చేతిలో రాజ్యాంగ పుస్తకాన్ని పట్టుకుని తిరుగుతారు? ఇంకో చేత్తో మేం రాజ్యాంగానికి అతీతులమని చెబుతూ ధర్నాలు, ఆందోళనలు చేయిస్తూ రాజ్యాంగ వ్యవస్థలను కించపరుస్తారా? నిన్న మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్ ఏం మాట్లాడుతున్నారు? అసలు సభ్యత ఉన్నోళ్లు మాట్లాడే భాషేనా అది? ఈ డూప్లికేట్ గాంధీ కుటుంబం కాంగ్రెస్ నేతలకు ఇచ్చే ట్రైనింగ్ ఇదేనా? ప్రధాని, కేంద్ర మంత్రులమీద ఇష్టమొచ్చినట్లు మాట్లాడాలని ట్రైనింగ్ ఇస్తున్నారా? గాంధీ వారసులమని చెప్పుకుంటూ 50 ఏళ్లపాటు ఈ దేశాన్ని దోచుకున్నది చాలదా?చేసిన తప్పులను ఎత్తి చూపి విచారణ చేస్తుంటే ధర్నాలు, ఆందోళనలతో అడ్డుకోవాలని చూస్తారా?ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వానికి డూప్లికేట్ గాంధీ కుటుంబమే స్ఫూర్తిగా తీసుకుని 'యంగ్ ఇండియా' బ్రాండ్ నినాదంతో ముందుకు పోతోంది. యంగ్ ఇండియా పేరుతో డూప్లికేట్ గాంధీ కుటుంబం 5 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులకు చెందిన 2 వేల కోట్ల విలువైన ఆస్తులను దోచుకుని మనీ లాండరింగ్ పాల్పడితే%ొ% ఇక్కడ కాంగ్రెస్ నేతలు యంగ్ ఇండియా బ్రాండ్%ొ% ఫోర్త్ సిటీ పేరుతో వేలాది ఎకరాల విలువైన భూములను స్వాధీనం చేసుకుంటూ 50 వేల కోట్లను దోచుకునేందుకు సిద్ధమైంది.ప్రజలు వాస్తవాలు ఆలోచించాలని కోరుతున్నా%ొ%సెంట్రల్ వక్ఫ్ కౌన్సిల్ (సీడబ్ల్యూసీ) నివేదిక ప్రకారం దేశంలో 8 లక్షల ఎకరాలకుపైగా వక్ఫ్ ఆస్తులున్నాయి. వీటి విలువ 10 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. వీటిపై ఏటా 12 వేల కోట్ల రూపాయలకు పైగా ఆదాయం వస్తోంది. ఈ సొమ్మును ఏం చేస్తున్నారు? దీనికి లెక్కా పత్రం జమ లేదు. ఆడిటింగ్ ఉండదు. ముస్లింలలో కోట్ల మంది పేదలున్నారు. కనీసం వాళ్ల ప్రయోజనాల కోసమైనా ఖర్చు చేయడం లేదు? ఆ సొమ్మునంతా బడా ముస్లిం సంపన్నులు, ఎంఐఎం నాయకులు, ఒవైసీ కుటుంబం దోచుకుంటోంది. వక్ఫ్ ఆస్తులను కూడా వాళ్లే వాడుకుంటున్నరు. ఒక్క తమిళనాడులోనే వక్ఫ్ ఆస్తుల అన్యాక్రాంతంపై హైకోర్టు ఆదేశం మేరకు విచారణ చేస్తే 2 వేల కోట్ల విలువైన ఆస్తులు అన్యాక్రాంతమయ్యాయని తేలింది.ఇంకా బాధాకరమేందంటే స్వాతంత్ర్య సమరయోధుల స్వారక చిహ్నాలను, మందిరాలను, గురుద్వారా భూములను కూడా వక్ఫ్ ఆస్తిగా పేర్కొంటూ ఆక్రమించుకుంటున్నారు.
తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాలోని తిరుచెందురాల్, కడ్లకురిచి గ్రామాలను, ఆ గ్రామాల్లోని 15 వందల ఏళ్ల నాటి పురాతన చంద్రశేఖర ఆలయ భూములను కూడా వక్ఫ్ భూములను పేర్కొంటూ క్లెయిమ్ చేసుకుంది. హర్యానాలోని జత్లానా గ్రామంలో గురుద్వారా భూమిని ఆక్రమించుకున్నారు. కర్నాటకలో లింగాయత్ లకు చెందిన వ్యవసాయ భూమిని, కేరళలలోని మునంబమ్ లో నివసిస్తున్న క్రైస్తవ మత్స్యకారుల భూములను కూడా వక్ఫ్ భూములని క్లెయిమ్ చేసుకుంది. ఇదెక్కడి న్యాయం? వక్ఫ్ బోర్డు పేరుతో ఏం చేసినా చూస్తూ ఊరుకోవాలా? పోనీ వక్ఫ్ ఆస్తులను పేద ముస్లింలకు పంచకుండా, వారి సంక్షేమానికి వినియోగించుకుండా సంపదనంతా ఎంఐఎం నేతలు దోచుకుంటే చూస్తూ ఊరుకోవాలా?అంతెందుకు అధికారిక లెక్కల ప్రకారం తెలంగాణలో 77 వేల ఎకరాల వక్ఫ్ లాండ్స్ ఉన్నాయి. వీటిలో కేవలం 20 శాతం అంటే 16వేల ఎకరాల భూములు మాత్రమే దర్గాలు, మసీదులు ఆధీనంలో ఉన్నాయి. మిగిలిన 80శాతం లాండ్స్ ఎవరి చేతిలో ఉన్నాయనుకుంటున్నారు? ఓవైసీ లాంటి వారు అక్రమించుకున్నారు. ఆసుపత్రులు, ఆఫీసులు, వ్యాపారాలు చేసుకుంటూ సంపద పెంచుకుంటున్నారు తప్ప పేద ముస్లింలకు ఏనాడైనా సాయం చేశారా? వాళ్ల ఆసుపత్రుల్లోనైనా ఫీజు తీసుకోకుండా ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారా? దమ్ముంటే చెప్పమనండి.వక్ఫ్ ఆస్తులంతే ఒవైసీ తాత సొమ్మనుకుంటున్నారా? 77వేల ఎకరాల్లో ఒక్క గజం కూడా పేదముస్లీంలు అనుభించే పరిస్థితిలో లేరు%ొ% వక్ఫ్ భూముల ద్వారా వచ్చే ఆదాయంతో ఒక్క పేదింటి ముస్లీం ఆడపిల్ల పెళ్లి అయినా చేశారా? చాలా వక్ఫ్ లాండ్ కబ్జా కేసుల్లో కాంగ్రెస్ బీఆర్ఎస్, ఎంఐఎం నాయకలు ఉండడంతో కేసులు ఓడిపోయి వక్ఫ్ భూములు కోల్పోయింది%ొ% అక్కడ వక్ఫ్ భూములన్నీ కబ్జాలోకి వెళ్లిపోయాయి ఇంకా కేంద్రం తెచ్చే కొత్త చట్టంతో భూముల యాజమాన్య హక్కులను లాక్కుంటుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారు.రాష్ట్రంలో ఉన్న వక్ఫ్ ఆస్తుల విలువ సుమారు 5లక్షల కోట్ల రూపాయలు. ఇంత పెద్దం మొత్తం ఆస్థి కలిగి ఉన్నప్పటికీ, పెద్ద ఎత్తున వీటిని ద్వారా ఆదాయం వస్తున్నా వాటికి లెక్కా పత్రం లేదు. ఈ సొమ్ముతో ఒక్క పేద ముస్లిం జీవితాన్ని బాగుచేయలేదు.పైగా వక్ఫ్ ఆస్తులపై అనేక వివాదాలున్నాయి.

# నేషనల్ హెరాల్ కేసు ఇప్పటిది కాదు:ఈటల రాజేందర్

నేషనల్ హెరాల్ కేసు ఇప్పటిది కాదని మల్కాజ్‌గిరి ఎంపి ఈటల రాజేందర్ అన్నారు. చట్టం ముందు అందరూ సమానమే అని చెప్పే కాంగ్రెస్ నేతలు, దేశాన్ని పాలించామని చెప్పే వాళ్లు ఎందుకు చట్టాన్ని గౌరవించడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిఆరెస్ దేశ ఐక్యత కోరుకుంటారా, విఛ్చిన్నం కోరుకుంటారా, అనేది ఈ నెలలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో తేలిపోతుందని అన్నారు. పార్టీల కార్పొరేటర్లు మాత్రం ఆత్మ ప్రభోదం ప్రకారం ఓటు వేయాలని ఆయన కోరారు. %-% శుక్రవారం నగరంలోని ఒక హోటల్‌లో జరిగిన హైదరాబాద్ స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల సన్నాహక సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాక్ పోలింగ్‌లో అందరూ కరెక్ట్‌గా ఓట్లు వేశారని,రేపు ఎన్నికల్లో కూడా ఇలానే ఓటు వేయాలని కోరారు. గ్రేటర్ పరిధిలో ఉన్న స్థానిక సంస్థల ఓట్లలో ఎంఐఎం తర్వాత రెండవ స్థానంలో బీజేపీ ఉందని, మూడో స్థానంలో టిఆర్ఎస్, నాలుగు స్థానంలో కాంగ్రెస్ ఉందని తెలిపారు. అతి తక్కువ కాలంలో ప్రజలచేత ఛీ కొట్టించుకున్న ప్రభుత్వం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని అన్నారు. చట్టం ఇచ్చిన జడ్జిమెంట్‌ను ఎందుకు కాదంటున్నారో సమాధానం చెప్పాలని కోరారు. భాష మీద నియంత్రణ లేదు, సభ్యత లేదు, సంస్కారం లేదు, నోటికొచ్చినట్టు మాట్లాడుతున్నారని ఆయన తెలిపారు.

# హైదరాబాద్‌లో ఉరుములు, మెరుపులతో వర్షం

భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, వికారాబాద్, నాగర్ కర్నూలు, నారాయణపేట, జోగులాంబ గద్వాల్ జిల్లాలో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. నగరంలో శుక్రవారం కురిసిన భారీ వర్షం కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం కురవడంతో పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. భారీ వర్షానికి పలు చోట్ల రహదారులపై భారీగా నీరు నిలిచిపోయింది. పలు ప్రాంతాల్లో భారీ వృక్షాలు నేలకొరిగాయి. తెలుగుతల్లి ఫ్లైఓవర్ వద్ద ట్యాంక్‌బండ్ నుంచి లోయర్ ట్యాంక్‌బండ్ వెళ్లే మార్గంలో చెట్టు కూలింది. నాంపల్లి రెడ్ హిల్స్ రోడ్డుపై చెట్టు కూలి రోడ్డు పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌పై పడింది. దీంతో ట్రాన్స్‌ఫార్మర్ పేలిపోయింది. బషీర్‌బాగ్‌లో పిజి లా కాలేజ్ ముందు రోడ్డుపై వృక్షం కూలిపోయింది. దీంతో ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది. లంగర్‌హౌస్ బాపునగర్‌లో భారీ వృక్షం కూలి రెండు విద్యుత్ స్తంభాలు విరిగిపోయింది. అస్మాన్‌గఢ్ విద్యుత్ డివిజన్ పరిధిలో 67 ఫీడర్లు ట్రిప్ అయ్యాయి. ఇక పలు ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణలో అధికారులు జాప్యం చేస్తున్నారు.

## రేవంత్ రెడ్డికి తీన్మార్ మల్లన్న వార్నింగ్

చైనా వస్తువుకు ఎంత గ్యారెంటీ ఉంటుందో రేవంత్ రెడ్డి పాలనకు అంతే గ్యారంటీ అని ఎద్దేవా బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా నోటిఫికేషన్లు జారీ చేస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుర్చీని లాగేస్తామని శాసనమండలి సభ్యుడు తీన్మార్ మల్లన్న హెచ్చరించారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా కొనసాగుతారని భావించామని, కానీ నోటిఫికేషన్ల ద్వారా బీసీలకు అన్యాయం చేస్తే ఆయన పదవీ కాలం ముగిసినట్లేనని అన్నారు.బీసీ చైతన్య సభలో ఆయన మాట్లాడుతూ, రూ. 8 లక్షల ఆదాయం ఉంటే పేదవాడు, రూ. 2 లక్షల ఆదాయం ఉంటే ధనవంతుడు అనే విధంగా చట్టాలు రూపొందించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవి ఏ రకమైన రిజర్వేషన్లు అని ప్రశ్నించారు. ఈడబ్ల్యుఎస్ రిజర్వేషన్లను పూర్తిగా నిర్మూలించే బాధ్యత తనదేనని స్పష్టం చేశారు. ఈడబ్ల్యుఎస్ వ్యవస్థ మనుగడలో లేకుండా చూస్తామని అన్నారు.
పెట్టుబడుల కోసం రేవంత్ రెడ్డి ఒక బృందంతో జపాన్‌కు వెళ్లారని గుర్తు చేశారు. జపాన్‌లో వెయ్యి కోట్ల రూపాయల పెట్టుబడులు తెచ్చారని విన్నామని, తెలంగాణలోని 2 కోట్ల మంది బీసీలు ఒక్కొక్కరు చాయ్ ఖర్చుల నిమిత్తం డబ్బులు ఇస్తే కోట్లాది రూపాయలు సమకూరేవని అన్నారు. పెట్టుబడుల కోసం అంత దూరం వెళ్లవలసిన అవసరం ఏముందని, బీసీలంతా కలిసి ఇచ్చేవారు కదా అని వ్యంగ్యంగా అన్నారు.రేవంత్ రెడ్డికి పరిపాలనాపరమైన జ్ఞానం లేకపోయినప్పటికీ, ముఖ్యమంత్రి పదవిలో ఉన్నందున ఆయనకు గౌరవం ఇస్తున్నామని అన్నారు. రేవంత్ రెడ్డికి పరిపాలనా రంగంలో అనుభవం లేదని, మోసం, కుట్ర, నయవంచన వంటి విషయాల్లో మంచి అనుభవం ఉందని విమర్శించారు. చైనా వస్తువులకు ఎంత గ్యారెంటీ ఉంటుందో, ఆయన పరిపాలనకు అంత గ్యారంటీ ఉంటుందని ఎద్దేవా చేశారు.

## 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయండి: కర్ణాటక ముఖ్యమంత్రికి రాహుల్ గాంధీ లేఖ

విద్యావ్యవస్థలో బలహీన వర్గాలు కుల వివక్షను ఎదుర్కోకుండా ఉండేందుకు 'రోహిత్ వేముల' చట్టాన్ని రూపొందించి అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యకు లేఖ రాశారు. మన విద్యా వ్యవస్థలో నేటికీ దళిత, ఆదివాసీ, ఓబీసీ వర్గాలకు చెందిన విద్యార్థులు వివక్షను ఎదుర్కొంటుండటం సిగ్గుచేటని ఆయన ఆ లేఖలో పేర్కొన్నారు.అంబేద్కర్ ఎదుర్కొన్న కష్టాన్ని మరే బిడ్డా ఎదుర్కోకుండా చర్యలు తీసుకోవడానికి సిద్ధరామయ్య కృషి చేస్తారని తాను విశ్వసిస్తున్నానని రాహుల్ గాంధీ అన్నారు. కొందరు వ్యక్తులు చూపిన వివక్ష కారణంగా ఎంతో భవిష్యత్తు ఉన్న రోహిత్ వేముల, పాయల్ తడ్వి, దర్శన్ సోలంకి వంటి యువత ప్రాణాలు కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. ఇలాంటి విషాదకర ఘటనలకు ఇకనైనా ముగింపు పలకాలని ఆ లేఖలో రాహుల్ గాంధీ విజ్ఞప్తి చేశారు.

## కాంగ్రెస్ పట్ల ఎలా ఉండాలో కేటీఆర్ సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి

ప్రశ్నించారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు దూరంగా ఉండటం సరికాదని అన్నారు.బేగంపేటలో ఎమ్మెల్సీ ఎన్నికపై నిర్వహించిన బీజేపీ సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మజ్లిస్ పార్టీకి వ్యతిరేకంగా బీజేపీ నిరంతరం పోరాటం చేస్తోందని అన్నారు. తమ పార్టీని ఓడించడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు పనిచేస్తున్నాయని విమర్శించారు. బీజేపీని విమర్శించే నైతిక హక్కు రాహుల్ గాంధీకి లేదని అన్నారు.
కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు మజ్లిస్ పార్టీ కనుసన్నుల్లో నడుస్తున్నాయని కిషన్ రెడ్డి ఆరోపించారు. లోక్‌సభ ఎన్నికల్లో హైదరాబాద్‌లో పోటీ చేసిన బీఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు ఎందుకు వెనుకడుగు వేస్తోందని ప్రశ్నించారు. మూడు కుటుంబ పార్టీలు కలిసి బీజేపీని ఓడించాలని చూస్తున్నాయని మండిపడ్డారు.హైదరాబాద్ అంటే కేవలం హైటెక్ సిటీ మాత్రమే కాదని, అంబర్‌పేట, ఖైరతాబాద్, నాంపల్లి కూడా ఈ నగరంలో భాగమేనని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. రియల్ ఎస్టేట్ వ్యాపారం ఉన్న ప్రాంతాలనే బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిందని ఆరోపించారు. తెలంగాణలో డబుల్ ఇంజిన్ ప్రభుత్వం వస్తేనే నగరం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ప్రధాని మోదీ చేస్తున్న కృషి వల్లే రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని ఆయన పేర్కొన్నారు.

## కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలి:కెటిఆర్



కంచ గచ్చిబౌలి భూములపై వెంటనే విచారణ చేపట్టాలని ప్రధాని మోడీకి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ విజ్ఞప్తి చేశారు. పర్యావరణంపై ప్రధాని మోదీకి ఉన్న చిత్తశుద్ధి నిరూపించుకోవాల్సిన సమయం ఇది అని పేర్కొన్నారు. కంచ గచ్చిబౌలి అటవీ ప్రాంత విషయంలో మోడీ ఆవేదన కేవలం మాటలకే పరిమితం కాకుండా భూముల ఆర్థిక అక్రమాలపై విచారణ చేపట్టి కాంగ్రెస్, బిజెపి కుమ్మక్కు కాలేదని నిరూపించుకోవాలని సూచించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కంచ గచ్చిబౌలిలో జరిగిన విధ్వంసం విషయంలో తన చిత్తశుద్ధి నిరూపించుకోవాలని అన్నారు. రేవంత్ రెడ్డి చేసిన విధ్వంసం పైన ప్రధానమంత్రి మాట్లాడింది కేవలం బూటకం కాకుంటే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి అంశం కేవలం వందల ఎకరాల పర్యావరణ విధ్వంసం మాత్రమే కాదు అని, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన రూ.10 వేలకోట్ల ఆర్థిక మోసం అని పేర్కొన్నారు. ఇప్పటికే సెంట్రల్ విజిలెన్స్ కమిషన్, సిబిఐ ఆర్‌బిఐ, సెబి, సీరియస్ ఫ్రాడ్ ఇన్వెస్టిగేషన్ ఆర్గనైజేషన్ సంస్థలకు ఆధారాలతో సహా కాంగ్రెస్ చేసిన రూ.10 వేల కోట్ల ఆర్థిక మోసం గురించి తెలియజేశామని తెలిపారు. సుప్రీంకోర్టు పంపించిన సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కూడా ఈ అంశంలో ఆర్థిక అవకతవకలు జరిగిన అంశాన్ని నిర్ధారించిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆర్థిక సంస్థల విభాగాల స్వతంత్ర విచారణ చేయాలని సూచించిందని గుర్తు చేశారు. నగరాలు వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో పర్యావరణ పరిరక్షణ అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశం అని, అయితే నిస్సిగ్గుగా, అక్రమంగా వ్యవస్థలను మోసం చేసి పర్యావరణ విధ్వంసం చేసిన రేవంత్ రెడ్డి లాంటి నాయకులను ప్రజల ముందు నిలబెట్టాల్సిన అవసరం ఉన్నదని వ్యాఖ్యానించారు.

## భక్తులు ఇచ్చిన 1,000 కేజీల బంగారాన్ని కరిగించిన స్టాలిన్ ప్రభుత్వం



తమిళనాడులో ఎన్నో పురాతన హిందూ దేవాలయాలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో దాదాపు 33,000 అత్యంత పురాతన దేవాలయాలు ఉన్నాయి. కనుక ఈ రాష్ట్రాన్ని దేవాలయాల రాష్ట్రంగా పిలుస్తారు. ప్రసిద్ధి చెందిన ఆలయాలను దర్శించుకునేందుకు దేశ విదేశాలనుంచి భారీ సంఖ్యలో భక్తులు చేరుకుంటారు. భారీ నగదు, నగలు వంటి విలువైన వాటిని తమకు ఇష్టమైన దేవుళ్ళకు కానుకలుగా సమర్పిస్తారు. అలా దేవాలయాలకు భక్తులు సమర్పించిన బంగారాన్ని ప్రభుత్వం కరిగించింది.తమిళనాడులో అడుగడుగునా గుడి ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా మూడు వేలకు పైగా ప్రసిద్ధి చెందిన దేవాలయాలున్నాయి. అయితే కొన్ని దేవాలయాలు ప్రపంచ ప్రసిద్ధిగంచాయి. ఈ ఆలయాలను సందర్శించేందుకు భక్తులు భారీ సంఖ్యలో చేరుకుంటారు. స్వామివారికి తమ శక్తికొలదీ బంగారు, వెండి వంటి విలువైన వస్తువులతో పాటు నగదుని కూడా సమర్పిస్తారు. ఇలా భక్తులు సమర్పించిన బంగారు వస్తువుల నుంచి డబ్బు సంపాదించడం ప్రారంభించింది తమిళనాడు సర్కార్. రాష్ట్ర ప్రభుత్వం 21 దేవాలయాలలో సుమారు 1,000 కిలోల ఉపయోగించని బంగారాన్ని కరిగించి 24 క్యారెట్ల బంగారు కడ్డీలుగా మార్చింది. ఈ కడ్డీలను బంగారు పెట్టుబడి పథకం కింద స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో జమ చేసింది. ప్రభుత్వం నివేదిక ప్రకారం దేవాలయాల్లో నిరుపయోగంగా పడి ఉన్న బంగారాన్ని కద్దీలుగా మార్చి బ్యాంక్ లో జమ చేసి సంవత్సరానికి రూ.17.81 కోట్ల వడ్డీని ఆర్జించింది.ముంబైలోని ప్రభుత్వ టంకశాలలో బంగారాన్ని కరిగించారు. బంగారాన్ని బ్యాంక్ లో జమ చేయడం వలన వచ్చే వడ్డీని దేవాలయాల్లో సౌకర్యాలను మెరుగుపరచడానికి, అభివృద్ధి చేయడానికి ఉపయోగిస్తున్నామని చెప్పారు. ఈ సమాచారాన్ని హిందూ ధార్మిక ధార్మిక దేవాదాయ శాఖ మంత్రి శేఖర్ బాబు తమిళనాడు అసెంబ్లీలో పాలసీ నోట్ ద్వారా పంచుకున్నారు.వివిధ దేవాలయాల నుంచి సేకరించిన బంగారు కడ్డీల పెట్టుబడి వివరాలను నోట్‌లో పొందుపరిచారు. మార్చి 31, 2025 నాటికి, 21 దేవాలయాల నుంచి మేలిమి బంగారం 10,74,123.488 గ్రాములు సేకరించినట్లు చెప్పారు. తమిళనాడులోని తిరుచిరాపల్లి జిల్లాలో ఉన్న సమయపురంలోని అరుళ్మిగు మరియమ్మన్ ఆలయం నుంచి అత్యధికంగా బంగారం విరాళం వచ్చింది. ఈ ఆలయం పెట్టుబడి పథకానికి నిరుపయోగంగా ఉన్న దాదాపు 424.26 కిలోల బంగారాన్ని ఇచ్చిందని వెల్లడించారు.ఈ పథకం సక్రమంగా నిర్వహించబడుతుందని నిర్ధారించుకోవడానికి.. ప్రభుత్వం మూడు ప్రాంతీయ కమిటీలను ఏర్పాటు చేసింది. ప్రతి కమిటీకి రిటైర్డ్ న్యాయమూర్తి నేతృత్వం వహిస్తారు. బంగారం పెట్టుబడి ప్రక్రియను తనిఖీ చేయడం, పర్యవేక్షించడం వీరి బాధ్యత.

అయితే ఈ పథకాన్ని కొంతకాలం నిలిపివేసినట్లు న్యూస్ పోర్టల నివేదించింది. ప్రభుత్వం ఆమోదం పొందిన తర్వాత 2021-2022లో మాత్రమే పునరుద్ధరించబడిందని పేర్కొన్నారు.బంగారం తర్వాత.. ఇప్పుడు ప్రభుత్వం దేవాలయాలలో ఉపయోగించని.. ఉపయోగించలేని వెండి వస్తువులను కరిగించడానికి ప్రభుత్వం అనుమతించింది. దీని ప్రకారం దేవాలయాలలో ఉపయోగించని వెండి వస్తువులను కరిగించడానికి ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు" అని పేర్కొంది.ఈ వస్తువులను ప్రభుత్వం ఆమోదించిన ప్రైవేట్ కంపెనీలు స్వచ్ఛమైన వెండి కడ్డీలుగా మారుస్తాయి. వెండి కరిగించడం ఆలయ స్థలాలలో, ముగ్గురు న్యాయమూర్తుల నేతృత్వంలోని జోనల్ కమిటీల పర్యవేక్షణలో జరుగుతుంది. వెండిని కరిగించే ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైంది.

## మొదటి నెలలోనే రికార్డు సృష్టించిన భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు



భారత రైల్వేలు ఎల్లప్పుడూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీకి వెన్నెముకగా ఉన్నాయి. ప్రయాణికులను చేరవేయడంతో, సుదూరాలకు వస్తువుల తరలింపును సులభతరం చేయడంలో ఇది ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. ఒక్కసారి మన రైల్వే గనక ఆగితే.. టోటల్ భారత దేశమే స్తంభించిపోతుంది. అంతటి శక్తివంతమైన వ్యవస్థ మన రైల్వే వ్యవస్థ.%భారత రైల్వేలు ఎల్లప్పుడూ భారతదేశ ఆర్థిక వ్యవస్థ, కనెక్టివిటీకి వెన్నెముకగా ఉన్నాయి. ప్రయాణికులను చేరవేయడంతో, సుదూరాలకు వస్తువుల తరలింపును సులభతరం చేయడంలో ఇది ఎప్పుడూ కీలక పాత్ర పోషిస్తోంది. ఒక్కసారి మన రైల్వే గనక ఆగితే.. టోటల్ భారత దేశమే స్తంభించిపోతుంది. అంతటి శక్తివంతమైన వ్యవస్థ మన రైల్వే వ్యవస్థ. రైలు అన్నది కేవలం ప్రయాణికులను చేరవేసే యంత్రం కాదు. అది మన దేశం గుండె చప్పుడు. సిగ్నల్ లైట్ల మధ్య, గ్రామాల నుంచి నగరాలకు, సముద్ర తీరాల నుంచి హిమాలయాలకు, ఒక మనసును మరొక మనసుతో కలుపుతూ సాగుతుంది.

ప్రయాణీకుల సౌలభ్యాన్ని దృష్టిలో ఉంచుకుని భారతదేశంలో వివిధ రకాల రైళ్లు నడుస్తాయి. భారతీయ రైల్వే నెట్‌వర్క్ ప్రపంచంలో రెండో అతిపెద్ద రైల్వే నెట్‌వర్క్. రైల్వేలు ప్రతిరోజూ 13 వేలకు పైగా రైళ్లను నడుపుతున్నాయి. వీటిలో ప్రతిరోజూ లక్షలాది మంది ప్రయాణికులు ప్రయాణిస్తారు. రైల్వే మంత్రిత్వ శాఖ అమృత్ భారత్ స్టేషన్ పథకాన్ని కూడా ప్రారంభించింది. దీని కింద 1000 కి పైగా రైల్వే స్టేషన్లను హైటెక్‌గా మార్చనున్నారు. అటువంటి పరిస్థితిలో, భారతదేశంలో కూడా ప్రైవేట్ రైళ్లు పరుగులు పెడుతున్నాయి.భారతదేశపు మొట్టమొదటి ప్రైవేట్ రైలు భారత్ గౌరవ్ ఎక్స్‌ప్రెస్. ఇది 2021లో భారత్ గౌరవ్ పథకం కింద ప్రారంభించింది. దీంతో పాటు ప్రయాణికుల సౌకర్యార్థం తేజస్ ఎక్స్‌ప్రెస్ పట్టాలెక్కింది. ఈ సంవత్సరం అక్టోబర్ వరకు తేజస్ ఎక్స్‌ప్రెస్ దాదాపు రూ. 70 లక్షల లాభాన్ని ఆర్జించింది. టిక్కెట్ల అమ్మకం ద్వారా దాదాపు రూ. 3.70 కోట్ల ఆదాయాన్ని ఆర్జించింది. రైల్వేలు తమ మొదటి ప్రైవేట్‌గా నడిచే రైలుకు స్థిరమైన ప్రారంభాన్ని సూచిస్తోంది.భారతీయ రైల్వే క్యాటరింగ్ అండ్ టూరిజం కార్పొరేషన్ (%×=జుజ%) లక్నో-ఢిల్లీ మధ్య తేజస్ ఎక్స్‌ప్రెస్ 50 రైల్వే స్టేషన్లను ప్రపంచ స్థాయి ప్రమాణాలకు అభివృద్ధి చేసింది. ప్రైవేట్ ప్యాసింజర్ రైలు ఆపరేటర్లు దాని నెట్‌వర్క్‌లో 150 రైళ్లను నడపడానికి అనుమతించే రైల్వేల బిడ్ సాధించింది. అక్టోబర్ 5న ప్రారంభమైన దాని ఆపరేషన్ , రైలు సగటున 80-85 శాతం ఆక్యుపెన్సీతో నడిచిందని పేర్కొంది. అక్టోబర్ 5 నుండి అక్టోబర్ 28 వరకు అంటే 21 రోజులు, రైలు వారానికి ఆరు రోజులు నడుస్తుంది. రైలును నడపడానికి చేసిన ఖర్చు దాదాపు రూ. 3 కోట్లు.ఈ అత్యాధునిక రైలును నడపడానికి %×=జుజ% రోజుకు సగటున రూ. 14 లక్షలు ఖర్చు చేస్తుంది. ప్రయాణీకుల ఛార్జీల ద్వారా రోజుకు దాదాపు రూ. 17.50 లక్షలు సంపాదిస్తుంది. లక్నో-ఢిల్లీ మార్గంలో తేజస్ ఎక్స్‌ప్రెస్ రైలును రైల్వేయేతర ఆపరేటర్, దాని స్వంత అనుబంధ సంస్థ %×=జుజ% నడుపుతోంది. %×=జుజ% తన ప్రయాణీకులకు భోజనం, రూ. 25 లక్షల వరకు ఉచిత బీమా, ఆలస్యం అయితే పరిహారం వంటి వివిధ ప్రయోజనాలను కూడా అందిస్తోంది. ప్రైవేట్ రైలు కార్యకలాపాలు, స్టేషన్ పునరాభివృద్ధి ప్రాజెక్టులపై చొరవలను వేగవంతం చేయడానికి ప్రభుత్వం గత నెలలో కార్యదర్శుల బృందంతో కూడిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. అయితే, ఆ బృందం మొదటి సమావేశం ఇంకా జరగలేదు.

గురువారం(ఏప్రిల్ 17) %×=జుజ% షేర్లలో పెరుగుదల కనిపించింది. %దీూజు% డేటా ప్రకారం, %×=జుజ% 1.20 శాతం పెరుగుదలతో రూ.769.65 వద్ద కనిపించింది. అయితే, ట్రేడింగ్ సెషన్ సమయంలో, కంపెనీ షేరు ఆ రోజు గరిష్ట స్థాయి రూ.770.75కి చేరుకుంది. ప్రస్తుతం కంపెనీ మార్కెట్ క్యాప్ రూ.61,572.00 కోట్లు. గత ఏడాది మే నెలలో కంపెనీ స్టాక్ 52 వారాల గరిష్ట స్థాయి రూ.1,148.30కి చేరుకుంది. అప్పటి నుండి, కంపెనీ షేర్లు 33 శాతం తగ్గాయి.

## శాంతినగర్ కాలనీ కృపా నిరీక్షణ మినిస్ట్రీస్ లో

# ఘనంగా గుడ్ ఫ్రైడే వేడుకలు

**స్టార్ త్రినేత్రం, అబ్దుల్లాపూర్మెట్:** పెద్ద అంబర్పేట్ 4వ వార్డు పరిధి శాంతినగర్ కాలనీలోని కృపా నిరీక్షణ మినిస్ట్రీస్ లో శుక్రవారం గుడ్ ఫ్రైడే వేడుకలు భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు, ఆరాధన నిర్వహించారు. క్రీస్తు మరణాన్ని గుర్తు చేసుకుంటూ చర్చిలో ప్రార్థనలతో గంటలు మోగించారు.సంఘ సభ్యులు ఏసుక్రీస్తు కల్వరి సిలువలో పలికిన ఏడు మాటలను చదివి వినిపించారు. ఈ సందర్భంగా పాస్టర్ సిల్వధర్ గుడ్ ఫ్రైడే విశిష్టతను వివరించారు. పాస్టర్ సిల్వధర్ మాట్లాడుతూ.. మానవుల పాప విముక్తి కోసం ఏసుక్రీస్తు కల్వరి సిలువలో రక్తం కార్చి మృతి చెందారన్నారు. లోకంలో ఎవరూ చేయని త్యాగాన్ని ఆయన చేశారన్నారు. ఆయన త్యాగాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. క్రీస్తు సిలువలో పలికిన ఏడు మాటలు క్రైస్తవ మార్గంలో నడుస్తున్న వారికి ఎన్నో ఆధ్యాత్మిక సత్యాలను నేర్పిస్తాయని పాస్టర్ సిల్వధర్ అన్నారు. ప్రతి ఒక్కరూ సత్య మార్గాన్ని అలవర్చుకోవాలన్నారు. తల్లిదండ్రుల పట్ల బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. మనిషి చనిపోయేంత వరకు ఏసుప్రభువు బోధనలను స్మరించుకుంటూ సమాజానికి, ప్రజలకు ఎలా ఉపయోగకరంగా ఉండాలో పాస్టర్ సిల్వధర్ తెలియజేశారు. ప్రతి ఒక్కరి పట్ల ప్రేమ, కరుణ, సాదరభావం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు చూపిన మార్గాన్ని అందరూ



అనుసరించాలని ఆయన అన్నారు. ప్రార్థనల అనంతరం క్రైస్తవ సోదర, సోదరీమణులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు, సభ్యులు, యూత్ సభ్యులు, మహిళలు, పిల్లలు, స్థానిక ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వనస్థలిపురం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు

**స్టార్ త్రినేత్రం, వనస్థలిపురం:** రాచకొండ కమిషనరేట్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా వివిధ పోలీసు స్టేషన్లలో అధికారులు మరియు సిబ్బంది పనితీరు, సామాన్య ప్రజలకు అందిస్తున్న సేవలను సమీక్షించడానికి రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు శుక్రవారం వనస్థలిపురం పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. స్టేషన్ రికార్డులను పరిశీలించడంతో పాటు రిసెప్షన్, పెట్రోలింగ్ స్టాఫ్ వంటి పలు విభాగాల పనితీరు, సీసీటీవీల నిర్వహణ వంటి అంశాలను సమీక్షించారు. సమస్యాత్మక ప్రాంతాల సిబ్బంది ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో శాంతి భద్రతల పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలను అడిగి తెలుసుకున్నారు. మహిళా భద్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు.




# త్వరలో కేంద్రంలో కీలక పరిణామాల దిశగా సంకేతాలు.. కేబినెట్ పునర్వ్యవస్థీకరణ?

చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, బీజేపీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.%ఢిల్లీ రాజకీయాలు అసక్తి రేకెత్తిస్తున్నాయి. అతి త్వరలోనే కేంద్రంలో కీలక పరిణామాల ఉండబోతున్నాయనే సంకేతాలు కనిపిస్తున్నాయి. చట్టాల ఆమోదం విషయంలో రాష్ట్రపతికి సుప్రీంకోర్టు కాల పరిమితి విధించిన అంశంతో పాటు కేంద్ర కేబినెట్ పునర్ వ్యవస్థీకరణ, బెంగాల్‌లో రాష్ట్రపతి పాలన, భారతీయ జనతా పార్టీకి కొత్త అధ్యక్షుడి ఎన్నిక, పార్టీలో సంస్థాగత మార్పులు సహా పలు కీలక అంశాలపై బీజేపీ ప్రత్యేక దృష్టి పెట్టినట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.వీటికి తోడు కేబినెట్ భేటీ జరగకపోవడం, ప్రధానిని రాష్ట్రపతిని కలవడం, బీజేపీ, కేంద్ర ప్రభుత్వ ముఖ్యుల వరుస సమావేశాల నేపథ్యంలో ఏదో జరగబోతుంది అంటూ రాజకీయంగా పెద్ద ఎత్తున ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఊహాగానాలకు మరింత ఊతమిచ్చేలా గత బుధవారం(ఏప్రిల్ 16) కేబినెట్ జరగకపోగా వచ్చేవారం కూడా కేంద్ర కేబినెట్ భేటీ సమావేశం జరగడం లేదని తెలుస్తోంది. కేంద్రంలోని బీజేపీ అగ్ర నేతలు ప్రధానమంత్రి నురంద మోడీ, అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జేపీ నడ్డా, బిఎల్ˇంతోష్ ఉమ్మడిగా విడివిడిగా సమావేశాలు నిర్వహిస్తున్నారు.గత మంగళవారం రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు ప్రధాని మోదీ. ప్రస్తుతం బీజేపీ జాతీయ అధ్యక్షుడు ఎన్నిక, సంస్థాగతంగా పార్టీలో మార్పులపై దృష్టి సారించిన అధిష్టానం కేబినెట్ పునర్వ్యవస్థీకరణపై కూడా ఆలోచన చేస్తున్నట్లు పార్టీలో చర్చ జరుగుతుంది. కేబినెట్, పార్టీ వ్యవస్థాగత పునర్ వ్యవస్థీకరణలో భాగంగా కొందరు యువ నేతలకు కీలక బాధ్యతలు అప్పజెప్పవచ్చంటూ బీజేపీ వర్గాల్లో చర్చలు జరుగుతున్నాయి. రానున్న బీహార్, పశ్చిమ బెంగాల్, తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల దృష్ట్యా ఆయా రాష్ట్రాల నేతలకు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించే



అవకాశం వుందని భావిస్తున్నారు. ఇంతకాలం తమిళనాడు బీజేపీ అధ్యక్షుడిగా పనిచేసిన అన్నామలైను కేంద్ర కేబినెట్‌లోకి తీసుకుంటారని ఇప్పటికే విస్తృతంగా ప్రచారం జరుగుతుంది.

బీజేపీ సంస్థాగత ఎన్నికల్లో భాగంగా వచ్చే వారం నూతన బీజేపీ జాతీయ అధ్యక్ష ప్రకటన ఉండే అవకాశం ఉంది. ఇప్పటివరకు 14 రాష్ట్రాలకు బీజేపీ రాష్ట్రశాఖ అధ్యక్షుల ప్రకటన పూర్తయింది. జాతీయ అధ్యక్షుడి ఎంపికకు ముందే కనీసం మరో ఐదు లేదా ఆరు రాష్ట్రాల అధ్యక్షులను ప్రకటించే అవకాశం ఉంది. పార్టీ అధ్యక్షులను నియమించాల్సిన రాష్ట్రాల్లో మధ్య ప్రదేశ్, గుజరాత్, ఉత్తర ప్రదేశ్, కర్నాటక, పశ్చిమ బెంగాల్, మహారాష్ట్ర, హర్యానా, ఆంధ్ర ప్రదేశ్, తెలంగాణా సహా పలు రాష్ట్రాలున్నాయి. పార్టీ బలోపేతంలో భాగంగా బీజేప జాతీయ ప్రధాన కార్యదర్శులు, ఉపాధ్యక్షులుగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించే అవకాశం ఉన్నట్లుగా తెలుస్తోంది.

మరోవైపు పశ్చిమ బెంగాల్ ముర్షిదాబాద్ లో హింస కారణంగా రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన దిశగా కేంద్రం అడుగులు అవకాశం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది..దీనితో పాటు రాష్ట్రాల అసెంబ్లీలు ఆమోదించి, పంపించిన బిల్లులు విషయంలో గవర్నర్లు, రాష్ట్రపతి ఆమోదం తెలిపే విషయంలో ఇటీవల సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో తదుపరి ఏ విధంగా ముందుకు వెళ్ళాలన్న దానిపైనా కేంద్ర ప్రభుత్వ, బీజేపీ ముఖ్యులు చర్చిస్తున్నట్లు సమాచారం.!

# మొదట రాలుతున్న జుట్టు.. తర్వాత ఊడి వస్తున్న గోళ్లు కొత్త వ్యాధి కలకలం..!

మహారాష్ట్రలోని బుల్ధానా జిల్లాలోని షెగావ్ తాలూకాలోని బాండ్‌గావ్‌లో ఒక వింత వ్యాధి వ్యాపించింది. గతంలో గ్రామస్తుల జుట్టు ఊడిపోయింది. ఇప్పుడు వారి చేతి, కాలు గోళ్లు కూడా రాలిపోతున్నాయి. దీని కారణంగా గ్రామస్తులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రభుత్వం ఈ వ్యాధిని సీరియస్‌గా తీసుకోవడం లేదని గ్రామస్తులు అంటున్నారు.మహారాష్ట్రలో వింత వ్యాధి కలకలం సృష్టిస్తోంది. బుల్ధానా జిల్లాలోని గ్రామాల్లో అకస్మాత్తుగా జుట్టు రాలడంతో స్థానికుల్లో ఆందోళన నెలకొంది. మూడు నెలలు గడిచినా, ఈ వ్యాధికి సరైన చికిత్స కనుగొనలేకోపోతున్నారు. ఇంతలో ఇప్పుడు ఈ గ్రామాల్లో మరో షాకింగ్ సంఘటన వెలుగులోకి వచ్చింది. జుట్టు కోల్పోయిన వారి వేలుగోళ్లు, కాలి గోళు ఇప్పుడు కుళ్ళిపోతున్నాయి. దీనివల్ల విరిగిన గోళ్లు రాలిపోతున్నాయి. ఈ విషయాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు.బుల్ధానా జిల్లాలోని షెగావ్, ఖంగావ్, నదుర తాలూకాలోని కొన్ని గ్రామాలలో, జనవరి నెలలో అకస్మాత్తుగా ఒక వ్యాధి ఉద్భవించింది. ఇది గ్రామస్తులందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. జనవరి నెలలో చాలా మంది గ్రామస్తులకు అకస్మాత్తుగా జుట్టు రాలడం ప్రారంభమైంది.



ఇది చూసి గ్రామస్తులు చాలా భయపడ్డారు. జుట్టు రాలడం వార్తల తరువాత, కేంద్రం నుండి నిపుణుల బృందం కూడా బుల్ధానాకు చేరుకుంది. పరీక్షలు నిర్వహించింది.ఐసిఎంఆర్ బృందం ఈ గ్రామాలను సందర్శించి, రోగుల వెంట్రుకలు, ఇతర నమూనాలను పరీక్ష కోసం సేకరించింది. కానీ ఐసిఎంఆర్ నివేదిక ఇంకా రాలేదు. అయితే, శరీరంలో సెలీనియం స్థాయిలు పెరగడం వల్ల జుట్టు రాలడం సమస్య ఏర్పడిందని పరిశోధనలో తేలింది. ఇప్పుడు ఈ గ్రామాల్లో మరోసారి కొత్త సమస్య తలెత్తింది.షెగావ్ తహసీల్‌లోని బాండ్‌గావ్‌లో, జుట్టు రాలడంతో బాధపడుతున్న రోగుల చేతులు, కాళ్ల గోళ్లు కూడా కుళ్ళిపోవడం, విరిగిపోవడం, రాలిపోవడం మొదలైంది. ఇది గ్రామస్తులను కలవరపెట్టింది. జుట్టు రాలడం తర్వాత, గోళ్లు దెబ్బతిన్నాయని, రాలిపోతున్నాయని ఫిర్యాదులు రావడం ఆరోగ్య శాఖకు మళ్లీ కొత్త సవాలుగా మారింది. గోర్లు పడిపోవడానికి కొత్త కారణాన్ని తెలుసుకోవడానికి రాష్ట్ర వైద్య బృందం %జమీూ, జూ% గ్రామానికి చేరుకున్నారు.ఇప్పటివరకు 25-30 మంది గోర్లు దెబ్బతిన్నాయని, రాలిపోయాయని బాండ్‌గావ్ సర్పంచ్ రాజన్ బన్సోడే తెలిపారు. ఈ రోగులలో ఎక్కువ మంది గతంలో జుట్టు రాలడం సమస్య ఉన్నవారే కావడం విశేషం. ఇప్పుడు వారి గోర్లు కూడా రాలిపోతున్నాయి. కొంతమంది రోగులు జుట్టు రాలడం అనే సమస్యను ఇంతకు ముందు ఎప్పుడూ ఎదుర్కోలేదు కానీ వారి గోళ్లు రాలిపోతున్నాయి. దీనివల్ల ప్రజల్లో భయానక వాతావరణం నెలకొని ఉంది. ప్రభుత్వం ఈ సమస్యను తీవ్రంగా పరిగణించడం లేదని స్థానికులు మండిపడుతున్నారు. తక్షణమే వైద్య సాయం అందించాలని గ్రామస్తులు కోరుతున్నారు. ఇదిలావుంటే, ఐసిఎంఆర్ దర్యాప్తు నివేదిక కూడా ఇంకా విడుదల కాలేదు.

# తాజా ఫ్రూట్స్‌తోనే వేసవిలో ఆరోగ్యం..

## - మండే ఎండకు పండే రక్ష - పండ్లు, పండ్ల రసాలతో శరీరానికి పోషకాలు



మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.

మండే కాలమ్‌లో.. పండే బలం..!! మరి ఈ పండ్లలో ఉన్న పోషకాలు ఏంటో తెలుసా..?వేసవి నుంచి ఈ పండ్ల ద్వారా ఎలా రక్షణ పొందవచ్చో తెలుసా..?ఫిట్‌నెస్ కోసం యోగా, వాకింగ్, జాగింగ్, జిమ్ చేయడం, ఫిట్‌నెస్ సెంటర్లకు పరుగులు తీయడం మాత్రమే కాదు.. ఆయా కాలాల్లో విరివిగా లభించే పండ్లను, పండ్ల రసాలనూ తీసుకోవడంతో ఆరోగ్యాన్ని ఫిట్‌గా ఉంచుకోవచ్చు. అంతేకాదు ఈ ఎండాకాలంలో 'పండంటి' ఆరోగ్యాన్ని మీ సొంతం చేసుకోవాలంటే 'మండే ఎండకు పండే రక్ష' అని మీరు తెలుసుకోక తప్పదు. అందుకే ఈ వేసవిలో లభించే పండ్లను, వాటిలో ఉండే పోషకాలను మీ కోసం అందిస్తున్నాం..

**పుచ్చకాయతో ఎంతో చలువ..**

వేసవిలో లభ్యమయ్యే పుచ్చకాయ శరీరాన్ని చల్లబరచడంలో బాగా ఉపకరిస్తుంది. అత్యధిక శాతం నీరు కలిగి ఉండే పుచ్చ ప్రధానంగా వేసవిలో ఎంతో మేలు చేస్తుంది. ముదురు ఎరుపు లేక గులాబీ రంగు పుచ్చకాయ గుజ్జులో కెరోటినాయిడ్స్, బీటా కెరోటిన్లు పుష్కలంగా ఉంటాయి. వీటిని శరీరం 'ఏ' విటమిన్‌గా మార్చుకుంటుంది. ఇంకా పుచ్చకాయలో బీ6, 'సీ', పీచు పదార్థాలు బాగా లభిస్తాయి. నీటి శాతం ఎక్కువగా ఉండటంతో శరీర ఉష్ణోగ్రతను తొందరగా తగ్గించి చల్లబరచడంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది. సుక్రోజ్, గ్లూకోజ్, ఫ్రక్టోజ్‌లు పుచ్చకాయలో ఎక్కువగా లభిస్తాయి.

**పోషకాల సపోట..**

సపోట మంచి పౌష్టికరమైనదని వైద్యులు చెబుతారు. కాల్షియం, ఐరన్‌లు ఈ పండు లో సమృద్ధిగా లభిస్తాయి. బీ1, బీ6, బీ12తో పాటు విటమిన్ ఈ విటమిన్ కూడా సపోటలో లభిస్తుంది. ఈ పండులో నీటి నిల్వ ఎక్కువగా ఉండటంతో వేసవి తాపం తీర్చడంలో బాగా ఉపకరిస్తుంది. జీర్ణం అయ్యేందుకు కాస్త ఎక్కువ సమయం తీసుకున్నా శరీరానికి ఎంతో మేలు చేసే పండుగా సపోటకు పేరుంది.

**దానిమ్మతో రక్తహీనత దూరం..**

దానిమ్మ పండు రక్తహీనతను దూరం చేస్తుంది. రక్తం సరిపడ లేక ఇబ్బంది పడుతున్న వారు దానిమ్మ రసాన్ని ప్రతి రోజూ ఓగ్లాసు తాగితే రక్త హీనత నుంచి బయటపడొచ్చు. అలాగే ఈ పండు వేసవిలో వడ దెబ్బ నుంచి రక్షణ కల్పిస్తుంది. ఈ పండులో పొటాషియం 666 మిల్లీ గ్రాములు, పాస్ఫరస్ 102 మిల్లీగ్రా, మెగ్నీషియం 34 మిల్లీ గ్రా, కాల్షియం 28 మిల్లీ గ్రా ఉంటాయి.

**అరటితో జీర్ణం..**

అరటి పండు సులభంగా జీర్ణమై రక్తంలో కలుస్తుంది. ఇది మలబద్దకాన్ని నివారించడంలో బాగా పని చేస్తుంది. శరీరంలోని కొలెస్ట్రాల్ తగ్గించి అధిక రక్తపోటును కంట్రోల్‌లో ఉంచుతుంది. మినరల్స్, పొటాషియం అరటిలో ఎక్కువగా లభిస్తాయి. ఈ పండులో 70.1 గ్రాముల నీరు ఉంటుంది. ప్రోటీన్లు 1.2 గ్రాములు, కొవ్వు 0.3 గ్రాములు, పిండిపదార్థాలు 27.2 గ్రాములు, కాల్షియం 17 మిల్లీ గ్రాములు, ఇనుము 0.4 మిల్లీ గ్రాములు, సోడియం 37 మిల్లీ గ్రాములు, పొటాషియం 88మిల్లీ గ్రాములు, జింక్ 0.15 మి.గ్రాలు, క్రోమియం 0.004 మి.గ్రాలు, కెరోటిన్ 78 మైక్రోగ్రాములు, థయామిన్ 0.0.5 మిల్లీ గ్రాములు, శక్తి 116 కిలో కాలరీలు ఉంటాయి.

**పైనాపిల్‌లో ఎన్నో విలువలు..**

పైనాపిల్‌లో బోలెడన్ని విలువలున్నాయి. 100 గ్రాముల పైనాపిల్(అనాస) పండులో 87.8 శాతం నీరు ఉంటుంది. 0.4 గ్రాముల ప్రోటీన్లుంటాయి. కొవ్వు 0.1 గ్రాము మాత్రమే ఉంటుంది. పిండి పదార్థాలు 10.8 గ్రాములు, కాల్షియం 20 మిల్లీ గ్రాములు వంద గ్రాముల పైనాపిల్‌లో లభిస్తాయి. అలాగే పాస్ఫరస్ 9 మిల్లీ గ్రాములు, ఇనుము 2.4 మిల్లీగ్రాములు, సోడియం 34.7 మిల్లీ గ్రాములు, పొటాషియం 37 మిల్లీ గ్రాములు, మాంగనీస్ 0.56 మిల్లీ గ్రాములు, కెరోటిన్ 18 మైక్రో గ్రాములు, శక్తి 46 కిలో కాలరీలు ఉంటాయి. వేసవి కాలంలో చల్లదనాన్ని చేకూర్చే ఈ పండును ఎక్కువగా జ్యూస్ రూపంలోనే సేవిస్తారు.

**జామతో జీవకణాల వృద్ధి..**

జామ పండులో యాంటీ యాక్సిడెంట్లు చాలా ఎక్కువగా ఉంటాయి. జామ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. ఇవి ఎంత ఎక్కువగా తింటే అంతమంచిదని వైద్యులు చెబుతున్నారు. మనిషి వయసుతోపాటే శరీరంలో ఉండే కొన్నిరకాల జీవ కణాలు పాడిబారిపోతాయి. జామలో ఉండే యాంటీ యాక్సిడెంట్లు ఈ ప్రత్యేకమైన కణాలను పాడవకుండా కాపాడుతాయి. వయసు పెరుగుతున్న కొద్దీ ఏర్పడే డీ-జనరేటివ్ వ్యాధులను, క్యాన్సర్ వ్యాధిని, ముసలితనాన్ని దరిచేరకుండా చేస్తుంది. బాగా ఎక్కువగా యాంటీ యాక్సిడెంట్లు లభించే 100 గ్రాముల పండులో 496 మిల్లీ గ్రాముల యాంటీయాంటీ యాక్సిడెంట్లు లభిస్తాయి.

**శరీర వేడి తగ్గించే కర్బూజ..**

దోస జాతికి చెందిన ఈ పండు తినడం వల్ల వేసవిలో ఎంతో చలువ చేస్తుంది. శరీరంలో వేడిని గణనీయంగా తగ్గించడంలో కర్బూజ దిట్ట. కేలరీలు లేని తీపిదనం కర్బూజలో లభిస్తుంది. ఆకలి మందగించడం, బరువు తగ్గడం, మలబద్ధకం, మూత్రనాళ సమస్యలు, ఎసిడిటీ, అల్సర్‌లాంటి సమస్యలున్నవారు ఈ పండు గుజ్జును తగిన నీళ్లలో కలుపుకుని తాగితే ఎంతో మేలు చేస్తుంది. ఆకలి పెంచడంతో పాటు అలసటా తీరుస్తుంది. రక్తపోటు, గుండె పనితనం పెంచడంలో బాగా సహకరిస్తుంది. కిడ్నీల్లో రాళ్లు ఏర్పడకుండా నివారిస్తుంది. ఎముకలకు బలం చేకూర్చడంతో పాటు శరీరానికి విటమిన్ 'సీ', ఫోలిక్ ఆమ్లం ఎక్కువగా అందుతాయి.

**యాపిల్‌కు సాటిలేదు..**

రోజుకో యాపిల్ తింటే అసలు డాక్టర్‌తో పనే ఉండదు. పెక్టిన్ అనే రసాయనం దండిగా లభించే ఈ పండు పేగులను ఆరోగ్యంగా ఉంచుతుంది. క్రమం తప్పకుండా ఎక్కువ కాలం తింటే బ్యాక్టీరియా ఎక్కువగా వృద్ధి చెంది కొన్ని రకాల కొవ్వు ఆమ్లాల ఉత్పత్తిలో సాయం చేస్తుంది. యాపిల్ తినడం ద్వారా పేగులకు హాని చేసే సూక్ష్మక్రిముల నియంత్రణ జరుగుతుంది. అంతేకాదు దేహాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు అవసరమైన బ్యూటీరేట్ రసాయనాన్ని యాపిల్ పండు ఉత్పత్తి చేస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. రక్తాన్ని వృద్ధి చేయడంలో ఈ పండుకు మరేదీ సాటిరాదని వైద్యులు సూచిస్తున్నారు. వేసవిలోనూ చాలా ఉపయోగకరం.

**నిమ్మకు తిరుగులేదు..**

రోగ నిరోధక శక్తిని ఇనుమడింపజేయడంలో నిమ్మకు మరే పండూ సాటిరాదని వైద్యులు చెబుతున్నారు. ఇందులో ఉండే యాంటీ యాక్సిడెంట్ గుణాలు వ్యాధికారక క్రిములతో పోరాడే శక్తిని పెంచుతాయి. జీర్ణక్రియను వృద్ధి చేయడంతో పాటు చర్మ సౌందర్యాన్ని పెంచుతుంది. ఇందులో పిండి పదార్థాలు 9 గ్రా, చక్కెర 2.5 గ్రా, పీచు పదార్థాలు 2.8 గ్రా, కొవ్వు పదార్థాలు 0.3 గ్రా, మాంసకృత్తులు 1.1 గ్రా, నీరు 89 గ్రా, విటమిన్ సి 53 మిల్లీ గ్రాములు, సిట్రస్ యాసిడ్ 5 గ్రాములు ఉంటాయి. ఎండా కాలంలో ప్రతీవ్యక్తికి నిమ్మ రసం ఎంతో ఉపశమనం ఇస్తుంది. శరీర ఉత్తేజానికి సహకరిస్తుంది.

**రక్త ప్రసరణ పెంచే ద్రాక్ష..**

ద్రాక్ష పండ్లలో రక్త ప్రసరణను పెంచే గుణముంది. శరీర వ్యవస్థల్లో కీలకమైన పాత్ర పోషించే మూత్ర పిండాల పనితనాన్ని పెంచడంతో పాటు కిడ్నీల్లో రాళ్లు రాకుండా ఈ పండ్లు కాపాడతాయి. అజీర్తి, మలబద్దకం తగ్గించడంలో ద్రాక్ష పండ్లకు ఏవీ సాటిరావు. నోరు, గొంతు భాగాలకు ఈ పండ్లలో ఉండే అనేక విటమిన్లు, ఖనిజాలు రక్షణ కల్పిస్తాయి. వీటిలో ఉండే పాలిఫినాల్‌లు కొలెస్ట్రాల్‌ని అదుపు చేయడంలో, క్యాన్సర్‌ను ఎదుర్కోవడంలో సహకరిస్తాయి. సోడియం, ఉప్పు పదార్థాలు ద్రాక్షలో చాలా ఎక్కువగా ఉంటాయి. ఈ ద్రాక్ష పండ్ల ద్వారా శరీరానికి విటమిన్ 'సీ'తోపాటు విటమిన్ 'కే' కూడా అందుతుంది.


**బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలం..**

బొప్పాయిలో 'ఏ' విటమిన్ పుష్కలంగా లభిస్తుంది. కెరోటిన్, ఏ, బీ, సీ, ఈ విటమిన్లు కూడా ఇందులో బాగానే లభిస్తాయి. ఇక ఖనిజాలు, ఫ్లేవోనాయిడ్లు, పొలేట్లు, పాంథోనిక్ ఆమ్లాలు, పీచు పదార్థాలు వంటి పోషకాలు బొప్పాయిలో దొరుకుతాయి. మామిడి తర్వాత అధికంగా 'ఏ' విటమిన్ బొప్పాయిలోనే లభిస్తుంది. బీ1, బీ2, బీ3, సీ విటమిన్, కాల్షియం, ఇనుము, భాస్వరంవంటి ఖనిజాలు బొప్పాయిలో సమృద్ధిగా ఉంటాయి. ఇందులో ఉండే బిటాకెరోటిన్ కంటి సంబంధిత వ్యాధులు రాకుండా తోడ్పడుతుంది. అస్తమా, కీళ్ల వ్యాధులు రాకుండా కాపాడుతుంది.

**మామిడితో మజా..**

మామిడిలో క్యాన్సర్ కణాలను అరికట్టే గుణం ఉంది. ఇందులో ఉండే పాలీఫినోల్ ఇందుకు ఉపకరిస్తుంది. తాజా మామిడిలో 15శాతం చక్కెర, ఒక శాతం మాంసకృత్తులు, ఏ,బీ,సీ విటమిన్లు ఉంటాయి. పిండి పదార్థాలు 17.00 గ్రాములు, చక్కెర 14.8 గ్రాములు, పీచు పదార్థాలు 1.8 గ్రాములు, కొవ్వు పదార్థాలు 0.27 గ్రా, మాంసకృత్తులు 51 గ్రా, థయామిన్ 0.058 గ్రా, సియాసిన్ 0.584 గ్రా, పాంటోథినిక్ ఆమ్లం 0.160 మిల్లీ గ్రా, విటమిన్ బీ6 0.134 మిల్లీ గ్రా, సీ విటమిన్ 27.7 మిల్లీ గ్రా, కాల్షియం 10 మిల్లీ గ్రా, ఇనుము 0.13 గ్రా, మెగ్నీషియం 9 గ్రా, బాస్వరం 11 మిల్లీ గ్రా, పొటాషియం 156 మిల్లీ మామిడి పండులో ఉంటాయి.

# ఈ అలవాట్లు మీ ఆరోగ్యానికి హానికరం..!





పౌష్టికాహారం తినడం, క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం, భోజనం చేసిన తర్వాత బ్రష్ చేయడం.. అన్నీ ఆరోగ్యకరమైన అలవాట్లు అనిపించవచ్చు. ఇవి హెల్తీ అలవాట్లే అయినా.. మన దైనందిన జీవితంలో పాటించే కొన్ని ఆరోగ్యకరమైన అలవాట్లు, మన శరీరానికి హాని చేస్తాయి. నిజానికి, కొన్ని ఆరోగ్యకరమైన రోజువారీ అలవాట్లు మీ ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. మనం ఆరోగ్యం అని పాటించే.. అన్‌హెల్తీ హ్యాబిట్స్ ఏమిటో ఈ స్టోరీలో చూద్దాం.

**తిన్న తర్వాత.. బ్రష్ చేయడం..**

కొంతమందికి తిన్న వెంటనే బ్రష్ చేసే అలవాటు ఉంటుంది. ఏదైనా ఎసిడిక్ ఆహార పదార్థా తిన్న తర్వాత.. అరగంట పాటు బ్రష్ చేయకూడదని నిపుణులు చెబుతున్నారు. నారింజ, ద్రాక్షపండ్లు, నిమ్మకాయ వంటి సిట్రిక్ యాసిడ్ ఉన్న పండ్లు.. పంటి ఎనామిల్‌ను బలహీనపరుస్తాయి. సిట్రస్ పండ్లు తిన్నతర్వాత.. బ్రష్ చేస్తే పళ్లపై ఎనామిల్ దెబ్బతింటాయి.

**వీకెండ్ రోజు ఎక్కువగా నిద్రపోతున్నారా..?**

వారం అంతా పని చేసి అలసిపోయి... కొంతమంది వీక్‌ఎండ్స్‌లో ఎక్కువగా నిద్రపోతూ ఉంటారు. జర్నల్ ఆఫ్ క్లినికల్ ఎండోక్రినాలజీ మెటబాలిజమ్‌లో ప్రచురించిన అధ్యయనం ప్రకారం వీక్‌ఎండ్‌లో అతిగా నిద్రపోవడం ఆరోగ్యానికి హాని చేస్తుంది.

దీని కారణంగా.. అనేక వ్యాధుల ముప్పు పెరుగుతుంది. వీక్ ఎండ్‌లో నిద్రను పూడ్చుకునే బదులు, ప్రతి రోజు రాత్రి 7 నుంచి 8 గంటలు ప్రశాంతంగా నిద్రపోండి.

**భోజనం స్కిప్ చేస్తున్నారా..?**

కొంతమంది బరువు తగ్గడానికి, క్యాలరీ ఇన్‌టెక్ తగ్గించుకోవడం కోసం మధ్యాహ్నం పూట భోజనం మానేస్తూ ఉంటారు. కాని ఈ అలవాటు మంచిది కాదు. ఒక పరిశోధన ప్రకారం, రోజంతా తరచుగా తినే వారి కంటే క్రమం తప్పకుండా భోజనం దాటవేసే వ్యక్తులు ఎక్కువ బరువు పెరుగుతారు. మధ్యాహ్న భోజనాన్ని స్కిప్ చేస్తే.. ఆకలి తర్వాత పెరుగుతుంది, దీని కారణంగా మీరు ఎక్కువగా తింటారు.



**వ్యాయామం తర్వాత ప్రొటీన్ షేక్..**

వ్యాయామం తర్వాత.. ప్రోటీన్ షేక్ తాగితే కండరాల పెరుగుదలను ప్రోత్సహిస్తుంది, నొప్పిని తగ్గిస్తుంది. కానీ మీరు పని తర్వాత, రాత్రి పూట వ్యాయామం చేసి ప్రొటీన్ షేక్ తీసుకోవడం మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. భోజనం, ప్రొటీన్ రెండూ మీ కడుపుకు హెవీగా ఉంటాయి. ఇది జీర్ణం కావడమూ చాలా కష్టంగా ఉంటుంది.

యాపిల్ తొక్క తీస్తున్నారా..?

చాలా మంది ఆపిల్‌పై తొక్క తీసి తింటూ ఉంటారు. కానీ ఆపిల్ చర్మంపై దాదాపు రెండింతలు ఫైబర్, 25% ఎక్కువ పొటాషియం, 40% ఎక్కువ విటమిన్ ఎ ఉంటాయి. యాపిల్‌లోని దాదాపు 100% క్వెర్సెటిన్ పై తొక్కలో ఉంటుంది. యాపిల్ తొక్కతో పాటు తినాలని నిపుణులు సూచిస్తూ ఉంటారు.

**ఈ అలవాట్లు మానుకోండి..**

చాలా మంది డైట్ సోడా మంచిదని తాగుతూ ఉంటారు. డైట్ సోడా ఎక్కువగా తాగితే బరువు పెరిగే అవకాశం ఉంది.

జిమ్‌లో ఎక్కువ వ్యాయామం చేయడం మంచిదని భావిస్తారు, కానీ ఇలా చేయడం వల్ల కండరాలు రిపేర్ చేయడానికి సమయం దొరకదు, ఇది నిద్రకు భంగం కలిగించవచ్చు.

బాటిల్ వాటర్ తాగడం, బాటిల్‌లో బ్యాక్టీరియా, రసాయనాలు ఎక్కువగా ఉన్నాయని పరిశోధనలో తేలింది, బదులుగా ఫిల్టర్ చేసిన, శుద్ధి చేసిన పంపు నీటిని తాగండి.

**గమనిక:** ఆరోగ్య నిపుణులు, అధ్యయనాల ప్రకారం ఈ వివరాలను అందించాం. ఈ కథనం కేవలం మీ అవగాహన కోసమే. ఆరోగ్యానికి సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్నా వైద్యులను సంప్రదించడమే ఉత్తమ మార్గం.

# ఎండాకాలంలో మీ గుండె ఆరోగ్యంగా ఉండాలంటే..!



వాతావరణం కూడా గుండె ఆరోగ్యాన్ని దెబ్బతీస్తుంది. అందుకే ప్రతి సీజన్ లో గుండెను ఆరోగ్యంగా ఉంచే చిట్కాలను ఫాలో కావాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. ఎద్దలు చాలా సరదాగా గడుపుతారు. అయినప్పటికీ వేడి మన ఆరోగ్యాన్ని ముఖ్యంగా మన గుండెను దెబ్బతీస్తుంది. వేడి గుండెను ఎన్నో రోగాల బారిన పడేస్తుంది. వేడి వాతావరణంలో రక్త నాళాలు విస్తరించడానికి, గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. ఇది రక్తపోటును తగ్గిస్తుంది. ఇది తేలికపాటి తలనొప్పి, మూర్ఛ, కొన్ని సందర్భాల్లో గుండెపోటుకు కూడా దారితీస్తుంది.

అంతేకాదు వేండి నిర్జలీకరణానికి దారితీస్తాయి. ఇది రక్తం గడ్డకట్టడం, గుండె దడ పెరగడం, గుండె ఒత్తిడి ప్రమాదాన్నిపెంచుతుంది. అందుకే ఎండాకాలంలో గుండెను ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. ఇందుకోసం హైడ్రేటెడ్ గా ఉండాలి. పలుచని, కాటన్ దుస్తులను వేసుకోవాలి. మీ శారీరక కార్యకలాపాల పట్ల జాగ్రత్త వహించాలి. మందును ఎక్కువగా తాగకూడదు. ఒత్తిడిని అదుపులో ఉంచుకోవాలి. ఎండాకాలంలో గుండె ఆరోగ్యంగా ఉండాలంటే ఏం చేయాలో ఇప్పుడు తెలుసుకుందాం..

**హైడ్రేటెడ్ గా ఉండండి**

ఎండాకాలంవేడి మనకు సాధారణం కంటే ఎక్కువ చెమట పట్టేలా చేస్తుంది. ఇది నిర్జలీకరణానికి దారితీస్తుంది. నిర్జలీకరణం మీ రక్తం చిక్కగా మారడానికి కారణమవుతుంది. దీంతో మీ గుండె రక్తాన్ని పంప్ చేయడానికి బాగా కష్టపడుతుంది. అందుకే ఇలాంటి సమస్య రావొద్దంటే పుష్కలంగా ద్రవాలు ముఖ్యంగా నీటిని తాగడం చాలా ముఖ్యం. శారీరకంగా చురుగ్గా ఉంటే రోజుకు కనీసం 8 గ్లాసుల నీటిని తాగండి. మీరు హైడ్రేట్ గా ఉండటానికి పండ్లు, కూరగాయలు వంటి వాటర్ కంటెంట్ ఎక్కువగా ఉండే ఆహారాలను తినండి.

**శారీరక కార్యకలాపాలు**

ఎండాకాలంలో చాలా మంది బయటకు వెళ్లి స్విమ్మింగ్, హైకింగ్ లేదా బైకింగ్ వంటి కొన్ని శారీరక కార్యకలాపాలను ఆస్వాదిస్తుంటారు. కానీ ఇవి మీ గుండెను రిస్క్ లో పడేస్తాయి. ముఖ్యంగా గుండె జబ్బులు ఉన్నవారికి. మీరు ఏం చేయాలి? ఏం చేయకూడదో డాక్టర్ ను అడిగిన తర్వాతే చేయండి. ఏదైనా పని చేసేటప్పుడు మైకంగా అనిపించినా లేదా ఛాతీ నొప్పి వచ్చినా వెంటనే హాస్పటల్ కు వెళ్లండి.

**వాతావరణానికి తగ్గ దుస్తులు**

ఎండాకాలంలో మీ గుండెను రక్షించడానికి తగిన దుస్తులను వేసుకోవడం చాలా అవసరం. వదులుగా ఉండే, లేత రంగు దుస్తులు చల్లగా ఉండటానికి, మీ శరీరం వేడెక్కకుండా ఉండటానికి సహాయపడతాయి. టోపీలు, సన్ గ్లాసెస్ కూడా సూర్యుని హానికరమైన కిరణాల నుంచి మీ తల, కళ్లను రక్షించడానికి సహాయపడతాయి. మీరు ఎక్కువ సేపు బయట ఉంటే మీ చర్మాన్ని రక్షించడానికి సన్‌స్క్రీన్ ను ఉపయోగించండి. మందును అతిగా తాగడం అస్సలు మంచిది కాదు. ఎందుకంటే మందు మీ గుండె ఆరోగ్యాన్ని రిస్క్ లో పడేస్తుంది. మందును ఎక్కువగా తాగడం వల్ల అధిక రక్తపోటు, సక్రమంగా లేని హృదయ స్పందన, మీ గుండె కండరాలు దెబ్బతింటాయి. ఒకవేళ తాగినా లిమిట్ లోనే తాగండి. అలాగే హైడ్రేట్ గా ఉండండి. శారీరక ఆరోగ్యం ఎంత ముఖ్యమో మానసిక ఆరోగ్యం కూడా అంతే ముఖ్యం. ముఖ్యంగా గుండె విషయానికొస్తే.. ఒత్తిడి, ఆందోళన, నిరాశ అన్నీ మీ గుండె ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతాయి. అందుకే వీలైనంత ఎక్కువ సేపు రెస్ట్ తీసుకోండి. అలాగే పుస్తకాన్ని చదవడం, యోగా చేయడం, వాకింగ్ కు వెళ్లడం వంటి పనులను చేయండి.